విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, నవంబర్ 2023

మహాసభలు జయప్రదం చేయండి

గోడపత్రిక ఆవిష్కరణలో
ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గభవాని

విశాలాంధ్ర - బనగానపల్లె : ఈనెల 17, 18, 19 నంద్యాలలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15 రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్రకార్యదర్శి దుర్గ భవాని, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో దుర్గ భవాని మాట్లాడుతూ 2024 సంవత్సరంలో పార్లమెంటులో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై అత్యాచారాలు జరగకుండా ప్రత్యేకచట్టం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరత గతిన న్యాయం చేయాలని వృద్ధ మహిళలకు రూ.5వేలు వికలాంగులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వాలని.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని పేర్కొన్నారు. రూ.500లకు గ్యాస్ ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్ నిత్యావసరధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించి అన్నదాతలు కొంతైనా ఉపశమనం కలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మహిళలతో కలిసి గోడపత్రిక

విడుదల చేశారు.సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలకృష్ణ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శివయ్య, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కలిగిరి రాముడు, ఏఐటీయూసీ కుల్లాయి స్వామి, సుబ్బయ్య, రైతుసంఘం నాయకుడు ఇమామ్ హుస్సేన్, రామసుబ్బమ్మ, రామేశ్వరి, దుర్గ భవాని, చంద్రకళ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

బీసీ దంపతులు ఆహ్వాన అందజేత

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15 రాష్ట్ర మహాసభలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పొలిటికల్ యాక్షన్ కమిటీ

సభ్యుడు బీసీ జనార్దన్‌రెడ్డి, సతీమణి బీసీ ఇందిరమ్మలకు ఆహ్వాన పత్రికను అందించి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గ భవాని హాజరు కావాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామాంజనేయులు,జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు, మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ, సీపీఐ నాయకులు, జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి శివయ్య, సీనియర్ నాయకులు సంజీవులు, గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కలిగిరి రాముడు, బనగానపల్లె ఏఐటీయూసీ అధ్యక్షుడు కుల్లాయి స్వామి, సుబ్బయ్య, రైతుసంఘం నాయకుడు ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైనఓపెన్ ఫుట్ బాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర- నందికొట్కూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు శనివారం ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయి ఓపెన్ ఫుట్బాల్ టోర్నమెంట్ ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ శాప్ చైర్మన్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ఆశీస్సులతో నందికొట్కూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలుగు రాష్ట్రాల ఓపెన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో యువత కొరకు గ్రామీణ క్రీడాకారుల కొరకు అదుదాం ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. బైరెడ్డి సిద్దార్థ రెడ్డి శాప్ చైర్మన్ అయినా తర్వాత క్రీడలు అభివృద్ధి చెందాయని నియోజకవర్గంలో స్టేడియం నిర్మాణాలు చేపట్టామని ఇదే మైదానంలో ఘనంగా భారీ ప్రైజ్ మని తో

సంక్రాంతి సంబరాలు పలు క్రీడాంశాలలో నిర్వహించామన్నారు.క్రీడాకారులకు భోజనాలు ఏర్పాటు చేసిన నాయకులు ఉస్మాన్‌బేగ్‌కు, క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందజేసిన ఓల్డ్ బి.ఎస్.ఆర్. టీమ్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ నాయబ్, రజినీ కుమార్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి దాతలను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ జబ్బార్ , కౌన్సిలర్ అశోక్ జెసీఎస్ కన్వీనర్ అబూబాకర్ వై.సి.పి యూత్ అధ్యక్షులు లడ్డు వైసీపీ నాయకులు ఉస్మాన్ శాప్ కో-ఆర్డినేటర్ స్వామిదాస్, రవి కుమార్, ఆర్గనైజర్లు సునీల్ కుమార్,ఇమ్రాన్ బాషా ,కోచ్ ఆనంద్ పాల్గొన్నారు.

డా. సుజాతపై చర్యలు తీసుకోవాలి- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య

విశాలాంధ్ర -బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలో ప్రభుత్వ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుజాతపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో పి.సుంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ఇక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలను ఇక్కడ సదుపాయాలు సరిగా లేవని తన సొంత హాస్పిటల్‌కి పిలిపించుకొని వారికి నెల నెల ఈ టెస్ట్‌లు ఆ టెస్టు అంటూ ప్రజల దగ్గర నుంచి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ చివరికి ప్రతి ఒక్కరికి సిజరింగ్ చేస్తూ లక్షలు

గడిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అంతే కాకుండా గత 15, 20 సంవత్సరాలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో తిష్ట వేసిందని, ఎక్కువ సమయం తన సొంతహాస్పిటల్‌లో డాక్టరగా పనిచేస్తున్నారని కావున ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆమెపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎ.శివయ్య, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ డి.శివ బాలకృష్ణ, అబ్బాస్, ఏఐటీయూసీ కార్యదర్శి జి.స్వామి, సుబ్బయ్య, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

విశాలాంధ్ర -చాగలమర్రి : రాష్ట్ర ప్రజలు మరోమారు వైసీపీ ప్రభుత్వానికి తిరిగి పట్టం కట్టడం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని ఆశీర్వదించాలని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సోహెల్ కోరారు.శనివారం 2వ సచివాలయ పరధిలో ఇంటింటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఆయన తెలిపారు. నేడు రాష్ట్రంలో అధికారంలోని వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను

ఎంత మేరకు నెరవేర్చారో వివరించారు. హామీల అమలులో పలు రాజకీయ పార్టీల మధ్య ఉన్న తారతమ్య భేదాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రఫి, సచివాలయ కన్వీనర్లు,గృహసారధులు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు పరిపాలించే హక్కే లేదు

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల: రాష్ట్రాన్ని అధోగతి తీసి అన్ని రంగాలలో

విఫలమైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలించే హక్కును కోల్పోయారని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నాయకుల సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరిపాలన చేతకాని జగన్‌ను రాష్ట్ర ప్రజలు మళ్లీ ఎందుకు కావాలనుకుంటారన్నారు. ప్రజలందరూ హేట్ జగన్ అంటున్నారని, ఒక్కసారి అవకాశంతో రాష్ట్రం అధోగతి అయిందన్నారు. ప్రత్యేకహెూదా మరిచి, పోలవరాన్ని గాలికి వదిలేసినందుకు,విద్యుత్, ఆర్టీసీచార్జీలు పెంపు,అమరావతి రాజధాని వదిలేయుట, గుంతల మయమైన రహదారులు, దిగజారిన ఆర్థిక పరిస్థితి,మరిచిన రైతులకు సున్నా వడ్డీ రుణాలు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లు లేకుండా చేసినందుకు ప్రజలు మళ్లీ జగన్ కోరుకుంటారా అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ పోలీసులు చేత ప్రతిపక్ష నాయకులు టిడిపి నాయకులే లక్ష్యంగా అక్రమకేసులను బనాయిస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. కరువు కమ్ముకొని వ్యవసాయరంగం కుదేలవుతూ అన్నదాతలు ఇబ్బంది పడుతుంటే కనీసం వైసిపి ప్రభుత్వం కేబినెట్లో సమీక్షించి నివారణ చర్యలు తీసుకోకపోవడం గమనర్హమన్నారు. చంద్రబాబు, లోకేష్‌లను చూసి జగన్ కు భయం పట్టుకున్నదని రాజ్యాంగంలో లేని సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైల్లో పెడుతున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి, నాయకులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, కె కృష్ణ రంగారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, వివేక్,నంద్యాల ప్రసాద్, గొంగటి హుస్సేన్ రెడ్డి,అందే రాము,ఉమ్మాయిపల్లి గోపాల్ రెడ్డి, ఇటిక్యాల శివా రెడ్డి, చిన్నపురెడ్డి, బాలు,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మినగర్‌లో క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర -వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులోని జమ్మినగర్

తండాలో శనివారం బంజారా యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. బంజారాలకు దీపావళి అతి ముఖ్యమైన పండుగ. ఆ సందర్భంగా పోటీలు ప్రోత్సహిస్తూ గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్, బంజారా యువకులకు టీ షర్టు,క్రికెట్ పోటీల ఎంట్రీ ఫీజును ఉచితంగా అందజేశారు. తమకు ఏకష్టం వచ్చినా పార్టీలకు అతీతంగా గిరిజనులకు సహాయం చేయడానికి ముందు ఉండే వ్యక్తులు రాజు నాయక్,రవి నాయక్ సొంత గ్రామం జమ్మి నగర్ తండా అయినందుకు మేమందరము సంతోషిస్తున్నామన్నారు.

పాఠశాలల రూపురేఖలు మార్చిన జగనన్న

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని ఆర్ఏఆర్ఎస్ నందు నేడు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీల సంక్షేమ జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలాన అబుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే శిల్పా

రవిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు.కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి తన జీవితకాలంలో విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు.

హిందూ సమ్మేళనం మహాసభ

విశాలాంధ్ర - బనగానపల్లె: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బనగానపల్లె నగరంలో హిందూ సమ్మేళనం మహాసభ బివి సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10 నుంచి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా హిందూ సోదరులు ఐక్యమత్యంగా తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో పూజ్య స్వామీజీలు శ్రీ శ్రీశ్రీ జయదేవానంగిరి స్వామిజీ, గీతామందిరం. ఇటిక్యాల శ్రీశ్రీశ్రీ జ్ఞానేశ్వరనంద స్వాములు రవ్వలకొండ, శ్రీశ్రీశ్రీ జ్ఞానేశ్వర మాతాజీ రవ్వల కొండ, శ్రీ సురేంద్ర జీ ఆర్.యస్. యస్. విభాగ్ ప్రచారక్, శ్రీ చౌదూరి ఈశ్వర్‌రెడ్డి, రాయలసీమ ధర్మ ప్రచారక్, మాధవరెడ్డి,జిల్లా కన్వీనర్, నాగమోహన్‌రెడ్డి, జిల్లా సహా కన్వీనర్ దాసరి శ్రీనివాసులు, జిల్లా ధర్మ ప్రచారక్ శివరామిరెడ్డి, సబ్‌డివిజన్ కన్వీనర్ శంకరయ్య, పల్లె మండల కన్వీనర్, నాగమల్లారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

వైసీపీకి దూరంగా బుగ్గన...అలిగిన మంత్రి ముఖ్య అనుచరుడు

విశాలాంధ్ర-డోన్ : వైసీపీ పార్టీలో ముసలం అలుముకుంది. పార్టీని నమ్మిన వారికి సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన చెందినట్లు తెలుస్తోంది. మంత్రి ముఖ్య అనుచరుడు కమలాపురం బుగ్గన జయ చంద్ర రెడ్డి వైసీపీ పార్టీకి దూరంగా ఉన్నారు. మంత్రికి ముఖ్య అనుచరుడు.మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన బుగ్గన జయచంద్ర రెడ్డి ఎమ్మెల్యే ఆర్థిక మంత్రి బుగ్గనకు రాజారెడ్డికి బంధువు.అదేవిధంగా ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్నారు. 2014 ఎన్నికలప్పుడు, 2019 ఎమ్మెల్యే ఎన్నికల్లో బుగ్గన రాజారెడ్డికి గెలుపునకు జయచంద్ర క్రియాశీలకంగా పని చేశారు.మంత్రి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు.

సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి

సర్పంచ్ ఎన్నికల్లో బుగ్గన జయచంద్ర రెడ్డి వైసీపీ పార్టీనుంచి సర్పంచ్ బరిలో నిలిచారు. తెలుగు దేశం నుంచి రేగటి అర్జున్‌రెడ్డి పోటీ చేశారు. పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో బుగ్గన జయ చంద్రారెడ్డి ఓటమిపాలయ్యారు. అయిన వైసీపీ పార్టీలోనే కొనసాగారు. అయితే టిడిపిలో ఉన్న అర్జున్ రెడ్డిని మంత్రి బుగ్గన రాయాభారం నడిపి వైసీపీలో చేర్చుకున్నారు. అర్జున్‌రెడ్డి రాకతో బుగ్గన జయచంద్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో గ్రామంలో మంచి పట్టు ఉన్న బుగ్గన జయచంద్రరెడ్డి పార్టీకి దూరంగా ఉన్నారు. బుగ్గన జయచంద్రరెడ్డికి గ్రామంలో మంచి పట్టుతో పాటు కుల బలం కూడా ఉంది.

ఫలించని మంత్రి బుగ్గన మంత్రం

బుగ్గన జయచంద్ర రెడ్డి వైసీపీ పార్టీకి దూరంగా ఉన్నారు.ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి ...బుగ్గన జయచంద్ర రెడ్డికి నచ్చ చెప్పేందుకు ప్రయత్నం చేశారు. ఆయిన బుగ్గన జయచంద్ర రెడ్డి వినలేదు.దీంతో మంత్రి బుగ్గన రాజారెడ్డి జోక్యం చేసుకున్నారు. బుగ్గన రాజారెడ్డి బుగ్గన జయచంద్ర రెడ్డిని పిలిపించి మాట్లాడారు. అయిన జయచంద్ర వినలేదని తెలుస్తోంది.

రైతులందరికీ సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో కెసి కెనాల్ కింద ఆయకట్టు రైతాంగానికి శనివారం రాత్రి నుండి నీటిని విడుదల చేస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంత జూటూరు వద్ద 1100 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందని, 16 వ లాకు వద్ద 800 నుండి 850 క్యూసెక్కుల నీరు రావడం జరుగుతుందన్నారు. ఒకరోజు ఓపిక పట్టాలని 27వ ఛానల్ వరకు నీరు అందుతుందన్నారు. ఈనెల 17 వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎగువ ప్రాంతాల రైతులు నీటిని వాడుకొని దిగువ ప్రాంతాలవారికి నీటిని వదలాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.రైతులందరికీ నీటిని ఇవ్వాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. సకాలంలో వర్షాలు లేక పోవడంతో జలాశయాల్లో తగినంతగా నీరు లేకపోవడంతో సాగునీటి ఇబ్బందులు ఎదుర య్యాయన్నారు. ఐదేళ్ల వారు అధికారంలో ఉన్నప్పుడు ఏరోజు వారు కేసీ కెనా ల్ మీదకు రాలేదన్నారు. 2014-19 కాలంలో వర్షాలు లేవని ఆ రోజున ప్రభుత్వంలోని నాయకులు కాలువ మీదికి రావడం జరగలేదన్నారు.

ఇవి అడ్డం పెట్టుకొని మైలేజీ కోసం మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు తెలుగుగంగ ఎందుకు ఆధునికరించలేకపోయావని ఆయన ప్రశ్నించారు. ఈరోజు మేము అధికారంలోకి వచ్చాక 25 కోట్లతో తెలుగు గంగ కెనాల్‌ను ఆధునికరించామన్నారు. తెలు గుగంగ ప్రధాన కాలువకు ఈనెల 14 నుండి 24 వరకు పూర్తిగా నీరు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రైతులకు మంచి చేసేందుకు మేము ఎప్పుడు సిద్ధంగానే ఉంటామన్నారు. మార్కెట్ యార్డ్ ద్వారా రైతు పండించిన పంటను కొనుగోలు చేసి కొనుగోలు మొత్తాన్ని నేరుగా రైతులు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని, అంత పారదర్శకంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఏంజరిగిందో అందరికీ తెలిసున్నారు. అవకాశం దొరికితే బురద జల్లే ప్రయత్నం చేస్తు న్నారని ఎద్దేవా చేశారు. ఏదిఏమైనా ఈకష్టకాలంలో రైతులు నీటిని పొదుపుగా వాడుకొని పంటలను రక్షించుకోవాలన్నారు.

అ'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర- నందికొట్కూరు : ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి మధుర జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు చేసే అల్లరి స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న గ్యాంగ్‌లు అవన్నీ ఓమధురమైన క్షణాలు. మళ్లీఅవన్నీ గుర్తు చేసుకుంటూ శనివారం 32 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. స్థానిక సీఎస్ఐ బోర్డింగ్ పాఠశాల పూర్వ విద్యార్థులు 32 ఏళ్ళ తీపి జ్ఞాపకాలను స్థానిక సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 1990-1991 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 32ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు.వాట్సప్ వేదికగా గత మూడు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు.చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ తమ లాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత గురువులు, పూర్వవిద్యార్థులు సతీష్ కుమార్, వేదవ్యాసులు, మల్లికార్జున్ రెడ్డి, వెంకటరమణ, సత్యం, రత్నాకర్, భాష, శ్రీధర్ రెడ్డి, అయ్యన్న, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్

విశాలాంధ్ర- శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ శనివారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు వీరికి ఆలయ రాజ గోపురం వద్ద ఆలయ కార్య నిర్వహణాధికారి డి పెద్దిరాజు సాదర స్వాగతం పలికారు అనంతరం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అమ్మవారి ఆశీర్వచన మండపంలో చీఫ్ జస్టిస్‌ని ఆలయఅర్చక వేద పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మ వాళ్ళ తీర్థప్రసాదాలు అందించారు ఆలయ అధికారులు జస్టిస్ కు స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.

గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-అవుకు : దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధి తెలుగు దేశంతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ వెల్లడించారు.శనివారం మండలంలోని ఓబులాపురం లో బాబు షూరిటీ భవిష్యత్తుకు

గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై గ్రామంలోని ప్రజలకు తెలిపారు. మండలంలోని ఓబులాపురం గ్రామంలో శనివారం భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీనీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీ ఇస్తున్న పథకాలు 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు1500 రూపాయలు,తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ15000, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలకు టికెట్టు లేని ప్రయాణం అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతుకు ఏడాదికి 20,000 ఆర్థిక సహాయం,బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారిని అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవికుమార్‌నాయుడు, సాంబశివారెడ్డి, రామాపురం పుల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న సారథ్యంలో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర -చాగలమర్రి : ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని గొట్లూరు, కలుగోట్లపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కు విచ్చేసిన ఎమ్మెల్యే గంగులను

సర్పంచ్లు శ్రీలత,దస్తగిరి రెడ్డి,ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఉపసర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, జగదీశ్వరరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అక్రమ కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర-డోన్ : ఓటమి భయంతో టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదని టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం డోన్ మండలం, చింతలపేటలో బాబుషూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మండలం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఓటమి భయంతో టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు గురిచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినా కూడా టీడీపీ నాయకులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గు చేటని , ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులకు , కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,అధైర్య పడొద్దని వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులు గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక రకాల కష్టాలు పడుతున్నారన్నారు. కష్టాలు వచ్చినప్పుడు ఆదుకునే వాడే అసలైన నాయకుడని,అటువంటి నాయకుడే మన చంద్రబాబు అన్నారు.. రైతుల పక్షపాతిగా పేరుపొందిన చంద్రన్న పాలన వస్తేనే రైతులకు మళ్లీ న్యాయం

జరుగుతుంది కాబట్టే 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా అన్నదాత పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఏపీలోని ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందనుందని, కావునా వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ ని గెలిపించుకొని, నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరాముడు,చిన్నన్న , రామకృష్ణ రెడ్డి, ఘనమద్దిలేటి, బాలు, బాలన్న, విక్రమ్ సింహారెడ్డి,గుర్రప్ప, ఓబులేసు, ఎల్లకృష్ణ ,నాగరాజు, సురేంద్ర, సూర్యచంద్ర, నారాయణ రెడ్డి , వేణుగోపాల్ పాల్గొన్నారు.

కార్తీక మహోత్సవాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర- బనగానపల్లె: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యగంటి క్షేత్రంలో మంగళవారం నుంచి కార్తీక మాసం మహోత్సవాలు ప్రారంభమవుతున్నాయని అందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులకు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డికి సూచించారు.శనివారం యాగంటిక్షేత్రంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26న దేవస్థానం ప్రాంగణంలో సాయంత్రం ఆరున్నర గంటలకు లక్షద్వీపోవచ్చు కార్యక్రమం దేవస్థానం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11న మంగళవారం నుంచి డిసెంబర్ 12వరకు కార్తీకమహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. డిసెంబర్ 11న కార్తీకమాస ఆఖరి సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.కార్తీకమాస కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, వేణుగోపాలయ్య, సిఐ తిమ్మారెడ్డి, ఎస్సై రామిరెడ్డి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్

విశాలాంధ్ర - నంద్యాల : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భారతదేశ మొట్టమొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన వ్యక్తి అని ఐఐటీలు, సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళల అకాడమీ, యుజిసి వంటి సంస్థలను ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి, నాగరాజు, జోన్ చైర్మన్ చంద్రమోహన్, సీనియర్ సభ్యులు ఎంపివి రమణయ్య, లాలిస్వామి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, నవంబర్ 2023

మహిళా హక్కులను కాలరాస్తే సహించం

విశాలాంధ్ర - కోడుమూరు : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా హక్కులను కాలరాస్తే సహించమని ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం అద్యక్షులు బి,జె సువర్ణ,కార్యదర్శి దోని విజయ భారతి,రాజేశ్వరిలు అన్నారు.స్థానిక ఇంద్రజిత్ గుప్తా నగర్‌లో సులోచనమ్మ అద్యక్షతన మహిళా సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సనబ్యులు బి.కృష్ణ, మండల కార్యదర్శి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషకుమార్‌లు హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలోనూ మహిళలకు రక్షణ కరువైందని విమర్శించారు. మహిళల కోసం ఏర్పాటుచేసిన దిశ యాప్ దశ తప్పిందని, పురుషులను కూడా ఆప్‌లో చేర్పించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిరంగంలోనూ మహిళలు ఎదగాలన్నారు.అనంతరం మహిళా సమాఖ్య నాయకురాల్లు సువర్ణ, విజయ భారతి, రాజేశ్వరిలు మాట్లాడుతూ మహిళలపై ఆరాచకాలు,అఘాత్యాలు పెరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహిళల హక్కులకోసం నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా వ్యతిరేక విదానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు.మహిళావ్యతిరేక విధానాలపై ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలన్నారు.ఈ సమావేశంలో సరోజమ్మ, ఈరమ్మ, వెంకటేశ్వరమ్మ, మంజుల, వరలక్ష్మి, సుంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ఎమ్మిగనూరులో డిసెంబర్ 19న నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కే.లక్ష్మిరెడ్డి, కే.జగన్నాథం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా మహాసభల నాటికి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రైతు సంఘంలో 25వేల మందిని సభ్యులుగా చేర్పించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు కల్పించాలని, కరువు వల్ల, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు రూ40 వేల నుండి లక్ష వరకు నష్ట పరిహారం ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించాలని, 106 చెరువులకు నీళ్ళు నింపాలని, కర్నూలు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని అనేక ఉద్యమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని కాపాడండి, రైతులను, గ్రామాలను రక్షించండి, దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మిగనూరులో డిసెంబర్ 18వ తేదీన రైతులతో ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని, మహాసభకు రైతుసంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ పార్టీ జిల్లా నాయకులు హాజరవుతు న్నారన్నారు. రైతు సంఘం కార్యకర్తలు అందరూ ఈమహాసభల కార్యక్రమాలు రూపొందించుకొని చురుగ్గా పనిచేసి జిల్లా మహాసభలు, జనవరిలో రాజమండ్రిలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

ప్రజల ఆదాయం పెరగాలంటే టీడీపీ గెలవాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల ఆదాయం పెరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం నగరంలోని 50 వ వార్డు పరిధిలోని కొత్తపేటలో ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ఇళ్లకు వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి మేనిఫెస్టో వివరించి తమ ప్రభుత్వమొస్తే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. పెరిగిపోయిన కరెంటు బిల్లులు, నిత్యవసర సరుకుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరగాల్సిన ప్రజల ఆదాయం ఇప్పుడు తగ్గిపోతుందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివృద్ధి జరగడంతో పాటు ప్రజల ఆదాయ వనరులు కూడా పెరుగుతాయన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తానని వివరించారు. ప్రజలకు మంచి చేసే నాయకుడినే ఎన్నుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నేతలు రంగారెడ్డి, బొల్లెద్దుల రామకృష్ణ, చెన్న, రఫిక్, బన్నీ, నారాయణ, రాముడు, శ్రీనివాసులు, భరత్, మనీష్, గణేష్, పాల్ రాజ్, దశరథ్, నరసింహులు, రఘు చారి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రోడ్లకు ఇరువైపుల షాపులలు తొలగించాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్ల లో రోడ్లకు ఇరువైపులా ఉన్న షాపుల ని తొలగించాలి జగనన్న చెబుదాం అనే కార్యక్రమంలో గ్రామస్తులు అర్జీ ఇచ్చారు. రోడ్డుకు ఇరువైపులా విస్తరించి ఉన్నటువంటి అక్రమ దుకాణాలను తొలగించాలని తహశీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీ అధికారుల, పోలీసులు ఆధ్వర్యంలో అక్రమ దుకాణాలను తొలగించాలని ఎస్బిఐ బ్యాంకు నుండి ఈద్గా వరకు ట్రాఫిక్ నియంత్రణ కొరకు రోడ్‌లో ఉన్న దుకాణాలు తొలగించాలన్నారు. ఎస్ఐ తిమ్మారెడ్డి షాప్ యజమానులు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్నా షాపులను పూర్తిస్థాయిలో షాపు యజమానులే స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. షాపులు తొలగించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా 5వ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ఏఐటీయూసీ అనుబంధం సంఘం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుల సమావేశం కర్నూలు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఎం. బాబూలాల్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం మద్దిలేటి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్. మునప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వహిస్తుందని విమర్శించారు. పర్మినెంట్ కార్మికులకు రావలసిన బకాయి అరియర్స్ రాలేదని, మున్సిపల్ కార్మికుల జిపిఎఫ్ డబ్బులు వారి జీతాలను కట్ చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు జిపిఎఫ్ ఖాతాలు తెరవలేదని, సెలక్షన్ గ్రేడ్స్ డబ్బులు కూడా సరిగా ఇవ్వడం లేదని చెప్పారు. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని గత ఎన్నికల ముందు చెప్పిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కొత్తగా జిపిఎస్ తీసుకురావడం దారుణమని ఆయన తెలిపారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని 2019 పాదయాత్రలో వైయస్ జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని చెప్పారు. ప్రధాన డిమాండ్ల సాధన,సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 19వ తేదీ ఆదివారం కర్నూలు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరుగు కర్నూలు జిల్లా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం,శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి
వికాస్ విద్యానికేతన్ కరస్పాండెంట్ స్వాతి యుగంధర్ పిలుపు

విశాలాంధ్ర - కర్నూలు : విద్యార్థులు విద్యతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరని వికాస్ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ స్వాతి యుగంధర్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు నగరంలోని గణేష్ నగర్ ప్రాంతంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నగర్‌లోని వికాస్ విద్యానికేతన్ హైస్కూల్లో 'దిరిధం' 2023 సాంస్కృతి కార్యకమాలు పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాచాకు పిల్లలన్నా, గులాబీలన్నా మహా మక్కువ అని, ఆయన పుట్టిరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులు,పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఫ్యాన్సి డ్రస్, పాటలు, సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి.

వారోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వెల్దుర్తి: ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 56 వ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ అధికారిణీ కవితా భాయి, వెల్దుర్తి గ్రంధాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాదులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈనెల14న బాలల దినోత్సవం ప్రారంభ వేడుకతో ప్రారంభమై 15న పుస్తకప్రదర్శన, 16న గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొని మహనేతలను స్మరించుకోవడం, 17న కవిసమ్మేళనం, 18న విద్యార్థులు వ్యాస రచన పోటీ, 20న గ్రంధాలయాలపైఅవగాహన మరియు ముగింపు వేడుకలు నిర్వహిస్తామన్నారు.వెల్దుర్తి గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో ముళ్లపొదల తొలగింపు

విశాలాంధ్ర -దేవనకొండ రూరల్ : మండలం పరిధిలోని తెర్నేకల్‌లో పత్తికొండ వారి స్వచ్ఛంద సేవా సంస్థ అయినా ఆర్డీటి ఏటియల్ రియనా గారి ఆదేశాలు మేరకు తెర్నేకల్ గ్రామంలోని ఆర్డీటి పొదుపు గ్రూపు మహిళలు స్వచందంగా ఎస్‌సి కాలనీ నుండి గంజిల్ల ఊరికి, వ్యవసాయ పొలాలకు వెళ్లే దారికీ, దళితుల స్మశానంకు వెళ్లే దారికీ కోసం అని దారికి ఇరు వైపులా దట్టంగా పెరిగిన ముళ్ల కంపను తొలగించారు. ఇదెకకుండా మహిళలు ప్రతి సోమ, మంగళవారం రోజుల్లో ఒక్కరోజు శ్రమదానం లాగా మన ఊరు మనమే బాగుచేసుకుందాం..పరిశుభ్రత పెట్టుకుందాం.అనేవిధంగా ఈ కార్యక్రమం ను చేపట్టారు. సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ పాల్గొని వారితో కలిసి ముళ్లపొదలు తొలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్డీటి పొదుపు మహిళలు ఐక్యతతో స్వచ్ఛందంగా గ్రామానికి సేవా చేయాలనీ వారిని ప్రశంసిస్తూ, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ ఆర్డీటి టీం లీడర్ నరసప్ప మరియు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక పార్టీ వైసీపీయే

విశాలాంధ్ర -ఆదోని రూరల్: రైతు వ్యతిరేక పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంఠప్ప విమర్శించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవక పంటలు పండగ పెట్టిన పెట్టబడులు అందక అంపుల పాలై వలస బాట పట్టిన అన్నదాతను ఆదుకోవడంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలం చెందాయన్నారు. పంట నష్ట పరిహారాన్ని కొన్ని మండలాలకు మాత్రమే పరిమితం చేస్తూ వివక్షత చూపడం వైసిపి ప్రభుత్వం యొక్క నైజమన్నారు. ఆదోని మండలంలో విపరీతమైన కరువు ఏర్పడినప్పటికీ కరువు మండలంగా ప్రకటించకపోవడం వెనక దాగి ఉన్న రహస్యం ఏంటని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం రైతు కంటనీరు ఆగదు, ఆత్మహత్యలు తప్పవని తెలియజేశారు. రాష్ట్ర పోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి కుటుంబానికి 25 లక్షలు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.

మహాసభకు తరలిన నేతలు

వెల్దుర్తి- విశాలాంధ్ర :హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్లోని పెరేడ్ మైదానంలోనిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభకు శనివారం మండల ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి నాయకులు అధిక వాహనాలలో తరలివెళ్ళారు. కర్నూలు జిల్లా నాయకులు మాసపోగు బజార్మదిగ, జగ్గుల బజార్ మాదిగ, కె. మోషా మాదిగ, ఎం.బాలరాజుమాదిగ, మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య మాదిగ, ఎన్.సూర్యచంద్రమాదిగ, పి. బజారుమాదిగ, మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యుత్ కోతలు విదుస్తున్న ఏఈని విధుల నుంచి తొలగించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి విద్యుత్ కోతలు విదుస్తున్న విద్యుత్ శాఖ ఇంచార్జీ ఏఈ గోవిందును విధుల నుంచి తొలగించాలంటూ శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు అజయ్ బాబు, బాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో ఏఈ గోవింద విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకుండా అధికార పార్టీకి జపం చేస్తున్నారని విమర్శించారు. కరెంటును ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరఫరా చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సాయంకాలం పూట వచ్చే తాగునీటికి విద్యుత్ కోతలు విదుస్తున్నారన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే ఏఈ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. సర్పంచ్ ఏది చెబితే ఆ పని చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు సర్పంచ్ గా గెలిపిస్తే ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేస్తానని చెప్పి ఈరోజు మాట తప్పడం ఏంటని ప్రశ్నించారు. పంచాయతీ స్థలంలో డబ్బాలు పెట్టుకుంటే 20 వేల నుంచి లక్ష రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం పూట తాగునీటిని వదిలేటప్పుడు విద్యుత్ కోతలు ఉపసంహరించుకోవాలని సర్పంచ్ కు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో విద్యుత్ శాఖ ఏఈ గోవిందు చేతివాటం ప్రదర్శించాడని, ఇప్పుడు కూడా తప్పులు మీద తప్పులు చేస్తూ పేద ప్రజలను చీకటి మయం చేస్తున్నాడన్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంచార్జీ ఏఈ గోవిందును విధుల నుంచి తొలగించి, రెగ్యులర్ ఏఈని నియమించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ సూపరింటెండెంట్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని మండల కార్యదర్శి రాజు, నాయకులు జాఫర్ పటేల్, తిక్కన్న, డోలు హనుమంతు, గోపాల్, నర్సింహులు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీమహిళా సమాఖ్య మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -కోడుమూరు : ఏపీ మహిళా సమాఖ్య మండల నూతన కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. ఇంద్రజిత్తునగర్ కాలనీలో మ హిళ నాయకురాలు సులోచనమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు.ఏపీ మహిళా సమాఖ్య మం డల అధ్యక్షురాలుగా బి జే సువర్ణ, మండల కార్యదర్శిగా ధోని విజయభారతి, ఉపాధ్యక్షురాలుగా ఎంవెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, సహాయ కార్యదర్శిగా బి.రాజేశ్వరి, కాటేగారి లక్ష్మీదేవమ్మ, కోశాధికారిగా మిరపకాయల సరోజమ్మలను, వీరితోపాటు కమిటీ సభ్యులుగా వర్కూరు భూలక్ష్మి, వెంకటేశ్వరమ్మ,రసూల్ బి,ఎస్ గిడ్డమ్మ,ఎస్ మంజుల,ఎరుకలిసుంకమ్మ,మద్దూరు మంగమ్మ, బి దస్తగిరమ్మ, బి లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్య దర్శులు, బిజే సువర్ణ, ధోని విజయ భారతిలు మాట్లా డుతూ మహిళల సమస్యల కొరకు పోరాడుతామని చెప్పారు.ఏపీ మహిళా సమాఖ్య ఇచ్చే ఉద్యమాల పిలుపులలో తాము భాగస్వాములు అవుతామని తెలిపారు. మహిళా సమాఖ్య అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.సావిత్రమ్మ,రంగమ్మ,రోజమ్మ,వెంకటేశ్వరమ్మ,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగన్ ఎందుకు కావాలి ప్రభుత్వ కార్యక్రమమా, వైసీపీ కార్యక్రమమా?

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమా లేక వైసీపీ కార్యక్రమమా? అని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ప్రశ్నించారు. శనివారం పెద్దకడబూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమం అయితే వైసీపీ నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులు ఎందుకు పాల్గొన్నారని, అలా కాకుండా పార్టీ కార్యక్రమం అయితే అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఎందుకు పాల్గొన్నారన్నారు. ఇది ఎవరి కార్యక్రమమో స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధి కారులపై ఉందన్నారు. ఇది చూస్తుంటే ప్రజాధనంతో ప్రభుత్వ అధికారుల చేత వైసీపీ ప్రచారం చేసుకోవడం ఎంత వరకు సమంజసమో ప్రజలు, మేధావులు, న్యాయకోవిధులు ఆలోచించాలన్నారు. 7న సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేశా రని, ఇంతవరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. రైతులు రోజూ మెసేజ్‌లు చూసు కుంటూ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నిరాశకు గురవుతున్నారని ఆరోపించారు. వెంటనే నిధులను ఖాతాల్లో జమ చేయాలని, అసంపూర్తిగా ఉన్న జగనన్న కాలనీ, రైతు భరోసా కేంద్రం, సచివాలయం పూర్తి చేయాలని, తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

పాఠశాలలలో డిజిటల్ విద్యాబోధన కొరకు ఎంపీ నిధుల నుండి డిజిటల్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయిస్తాం
కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్

విశాలాంధ్ర- కర్నూలు జిల్లా పరిషత్ : డా.మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకం అని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మైనారిటీల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారతరత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం - జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు ఎంపి డా.సంజీవ్ కుమార్, నగర మేయర్ బి.ఎల్లా రామయ్య, డీఆర్వో కె.మధుసూదన్ రావు, మైనార్టీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, మైనార్టీ సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి డా. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ డా.మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. నేటి విద్యార్థులు అధునాతన పద్ధతిలో విద్యను అభ్యసించేలా పాఠశాలలలో డిజిటల్ విద్యా బోధన ఎంతో అవసరమని, అందుకు ఐదు నెలలలోపు పాఠశాల్లోని డిజిటల్ విద్యాబోధనకు అవసరమైన పరికరాలు ఎంపీ నిధుల నుండి ఏర్పాటు చేస్తానన్నారు.ఆజాద్ కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ అమలవుతున్నాయంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవచ్చన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుడు మనదేశంలో అక్షరాస్యత శాతం 14 ఉండేది ఈనాడు74 శాతానికి చేరిందన్నారు. మైనార్టీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముస్లిం మైనార్టీలకు పాఠశాలలు, హాస్టల్స్, ఏర్పాటు చేసిందని, విద్యార్థులు విద్యలో రాణించి అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను పార్లమెంట్ సభ్యుల చేత అందజేశారు.

ఆ భాషలను రెండోభాషగా గుర్తించాలి

విశాలాంధ్ర- హెాలగుంద : హెాలగుంద జిల్లా పరిషత్ హై స్కూల్లో కొత్తగా ప్రవేశపెట్టిన సిబిఎస్ ఈ సిలబస్‌లో కన్నడ ఉర్దూ భాషలను రెండో భాషగా గుర్తించాలంటే మండల వైసీపీ కన్వీనర్ షఫీ ఉల్లా వైసీపీ నాయకుడు ఈసా కన్నడ యువక సంఘం నాయకులు శివన్నగౌడ్, గౌసిద్దప్ప శనివారం కార్మిక మంత్రి గుమ్మనూరు జయరాం ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నోఏళ్ల నుండి కన్నడ, ఉర్దూ భాషల్లో విద్యాబోధన చేస్తున్న విద్యార్థులకు సీబీఎస్ఈ లో గుర్తించకపోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు కన్నడ భాషలో విద్యార్థులు ఉత్తీర్ణులైతే ఆంధ్ర తో పాటు కర్నాటక రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి లభిస్తాయని రిజర్వేషన్ సౌకర్యం కలుగుతుందన్నారు. మంత్రి జయరాం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మిగులుతుందని వాపోయారు.మంత్రి జిల్లా కలెక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లా డుతూ కన్నడ ఉర్దూ భాషను రెండో భాషగా గుర్తించాలని ఆదేశించారు.

తాగు..సాగు నీరు సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర -గోనెగండ్ల : గోనెగండ్లలో తాగునీరు సాగునీరు సమస్యను పరిష్కరించాలని గోనెగండ్ల రైతులు ఎస్ఎన్ మాబువలి,కడపల చిన్న వెంకటేష్, లు అన్నారు.శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతు గోనెగండ్లలో తాగు, సాగునీరు, విషయంపై ప్రజలు ంది పడుతున్నారు.పక్కన్న గాజుల దిన్నె ప్రాజెక్టు నీళ్ల గోనెగండ్ల కు ఉపయోగపడడం లేదు.కావునా గోనెగండ్ల మండలంలోనిగాజులదిన్నె ప్రాజెక్టు నీళ్లు, పత్తికొండ, దేవనకొండ, డోన్, తుగ్గలి,మద్దికేర తదితర ప్రాంతాలకు సరఫరా అవుతుంది.కానీ గోనెగండ్ల గ్రామానికి త్రాగడానికి, సాగుకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన అధికారులు స్పందించి తాగు, సాగు నీరు పరిష్కరించాలని కోరుతున్నారు.

నటుడిగా చంద్రమోహన్ చిరస్థాయిగా..

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: అర్థ శతాబ్ది కాలం పైగా 800 చిత్రాలకు పైగా నటించి తెలుగు వారి గుండెల్లో ప్రపంచవ్యాప్తంగా చిరస్థాయిగా నిలిచిన నటుడు చంద్రమోహన్ అని తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. నవరస సన్నివేశాలలో ఏ పాత్రలోనైనా అంతర్లీనమై జీవించే సంపూర్ణ నటుడు చంద్రమోహన్ మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని చంద్రమోహన్ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రంగులరాట్నం సినిమాతో కథానాయకుడిగా ప్రారంభించి ఉత్తమ నటుడిగా హాస్యనటుడిగా గానే కాక భక్తి రస చిత్రాలలో సైతం తనదైన శైలిలో ప్రజల మన్ననలను పొందారన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: రానున్న కాలంలో భవిష్యత్తు తరాల మనుగడ ప్రశాంతంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి. శంకర్‌శర్మ అన్నారు. నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఆవరణలోని మీడియా సెంటర్ వద్ద జర్నలిస్టులకు సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ హరిత బాణాసంచా (గ్రీన్ క్రాకర్స్) పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.శంకరశర్మ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా రసాయనాలతో కూడిన సాధారణ బానసంచాను ప్రతి ఒక్కరు వినియోగిస్తున్నారని, దీనివల్ల పర్యావరణ పరిరక్షణకు ముప్పుబాటిల్లి భవిష్యత్తు తరాల మనుగడ కష్టమవుతుందని వివరించారు .రసాయనాలతో కూడిన బాణసంచాలో బేరియం, ఆర్సినిక్ ,లెడ్, మెగ్నీషియం జోడియం వంటి విష పదార్థాలు ఉంటాయని, బాణాసంచాను కాల్చినప్పుడు అవి వాతావరణం లో కలిసిపోయి మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లేలా చేస్తాయని చెప్పారు . విష రసాయనాలతో కూడిన బాలసంచా కాల్చడం వల్ల మనుసుల్లో మెదడు, గుండె, మూత్రపిండాలు, నాడి మండల సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు .అలాగే వాటి శబ్దం అధికంగా ఉండటం వల్ల శబ్ద కాలుష్యం కూడా ఏర్పడుతుందని చెప్పారు. దీపావళితోపాటు సమాజంలో ఏ శుభకార్యం జరిగిన బాణాసంచా కాల్చడం పరిపాటిగా మారిందని, దీనివల్ల విష రసాయనాలు విస్తృతంగా వాతావరణంలో కలిసిపోయి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతున్నాయని చెప్పారు. ఇలాంటి రసాయనాలతో కూడిన బాణసంచా కాల్చడాన్ని నిషేధించారని ,వీటికి ప్రత్యామ్నాయంగా హరిత బాణాసంచాను కాల్చడానికి సూచించారని చెప్పారు. సి ఎస్ ఐ ఆర్ తోపాటు జాతీయ పర్యావరణ మండలి సిఫారసు చేసిన హరిత బాణసంచాను మాత్రమే కాల్చాలని ఆయన వివరించారు. దీనివల్ల వాతావరణ కాలుష్యం ఉండదని ,మనిషికి ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం కావని ఆయన తెలియజేశారు. దీపావళి పర్వదినం అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని అలా కాకుండా రసాయనాలతో కూడిన బాణసంచా కాల్చడం వల్ల పర్యావరణాన్ని కాలుష్యం చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలను ఉత్పన్న ప్రజల జీవితాలు దుర్భరం కాకూడదని సీనియర్ గ్యాస్ట్రం ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, నవంబర్ 2023

ఐటిఐ కళాశాలకు సొంత భవనం కలేనా....?.

15 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న కళాశాల

కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు

పలు ప్రైవేటు సంస్థల్లో స్థిరపడిన కళాశాల విద్యార్థులు

గదులు లేక ఆరు బయట నిర్వహిస్తున్న క్లాసులు

విశాలాంధ్ర-అవుకు: అవుకు ప్రాంత విద్యార్థుల కోసం సాంకేతిక విద్యను అందించాలన్న సంకల్పంతో 2008వ సంవత్సరంలో అప్పటి శాసనసభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి అవుకు పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేశారు. 8 ట్రేడ్లతో ప్రారంభమైన కళాశాలలో 360 మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. కళాశాల నిర్వహణకు 32 తరగతి గదులు అవసరం కాగా కేవలం 16 గదులలోనే తరగతులు మరియు ల్యాబ్లు నిర్వహిస్తున్నారు.ఆరుబయట నే తరగతిగదులునిర్వహించుకోవాల్సిన పరిస్థితి కళాశాలలో నెలకొంది. ఒక్క సంవత్సరం కోర్సులో భాగంగా కోపా, మెకానికల్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఉండగా రెండు సంవత్సరాల కోర్సులో భాగంగా డ్రాఫ్ట్ మెన్ సివిల్,ఫిట్టర్, మెకానికల్ మోటార్ వెహికల్, ఎలక్ట్రిషన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ కోర్సులలో 360 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు రాంకో, మహా సిమెంట్స్, కియా,నెల్లూరులోని శ్రీ సిటీ, రైల్వే మరియు ఆర్టీసీలలో అప్రెంటిస్గా దాదాపు 200 మంది విద్యార్థులు స్థిరపడ్డారు. వేసవికాలంలో పాఠశాల స్థాయి విద్యార్థుల కోసం కంప్యూటర్ కోర్సులను కూడా నిర్వహిస్తున్నారు. అయితే కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2018 వ సంవత్సరంలో 6 కోట్ల రూపాయలతో మెట్టుపల్లి దారిలోని ఆదర్శ పాఠశాల ప్రాంతంలో 10 ఎకరాల విస్తీర్ణంలో

కళాశాలలోని కంప్యూటర్ తరగతి గది

కళాశాల నూతన భవన నిర్మాణానికి మరియు 100 మంది విద్యార్థులకు వసతి గృహమునకు నిధులు మంజూరయ్యాయి. అయితే త్వరలోనే పనులు ప్రారంభం కావాల్సి ఉండగా కాంట్రాక్టర్ అకస్మిక మరణంతో పనులు నిలిచిపోయాయి. 2022వ సంవత్సరంలో మరల 6.75 కోట్లతో కళాశాల భవనము మరియు 2.5 కోట్లతో 200 మంది విద్యార్థులకు వసతి గృహానికి సంబంధించిన ప్రతిపాదనలను పంపించారు. అయితే నేటికీ కళాశాల భవన నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కళాశాల నూతన భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుచున్నారు.

నూతన ప్రతిపాదనలు పంపించాము- ప్రిన్సిపల్ నాగరాజు :

నాగరాజు

2018 సంవత్సరంలో 6 కోట్ల రూపాయలతో నూతన భవ నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ మరణించడంతో నిర్మాణం ప్రారంభ గాక ముందే ఆగిపోయింది. మరల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 6.75 కోట్లతో ప్రతిపాదన పంపించాము.

పాత భవనంలో కొనసాగుతున్న ఐటిఐ కళాశాల

కనీస వసతులు లేక విద్యార్థుల ఇబ్బందులు.. శిక్షణాధికారి, వెంకటేశ్వర్లు:

వెంకటేశ్వర్లు

ఐటిఐ కళాశాలలో 360 మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. అందులో ఆరు గురు అమ్మాయిలు కూడా ఉన్నారు. కళాశాలలో అన్ని కోర్సులకు సంబంధించి తరగతి గదులు, ల్యాబ్ లకు గదులు లేవు. కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విశ్వ జ్ఞానం- విద్యతోనే సాధ్యం... తహసీల్దార్

విశాలాంధ్ర-కౌతాళం: విశ్వజ్ఞానం విద్యతోనే సాధ్య మని తహసీల్దార్ రామేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముందుగా ఆజాద్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల ఉన్నత విజయాలను సాధించిన ప్రముఖుల వేషధారణతో పురవీధుల గుండా భారీర్యాలీ నిర్వహించారు ర్యాలీ ని ఉద్దేశించి అంబేద్కర్ ,వైయస్సార్ ,కూడలిలో తాసిల్దార్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభా హై

స్కూల్ యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలతో వి ద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేయడం అభి నందనీయమన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి చెడు అలవాట్లు, చెడు స్నే హాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఉపాధ్యా యుల కలలను సాకారం చేయాలని అప్పుడే మీరు ఉన్నతమైన జీవితంలో అడుగు పెడతారని సూచించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సయ్యద్ దూద్ భాష, ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రతిభ హై స్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్ పీర్, ఉపాధ్యాయులు సయ్యదా సబిహా, జయలక్ష్మి రామలక్ష్మి ముంతాజ్ రాజు, పరమేష్, భీమేష్, శిరీష, సునీల్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్ మరియు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామిలో కిక్కిరిసిన భక్త జనం

విశాలాంధ్ర-బేతంచెర్ల : మండల పరిధిలోని మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానమునకు శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.వేకువ జాము నుంచే మెట్టు పూజలు,దీపాలు వెలిగించడం, మొదలగు మొక్కలు తీర్చుకున్నారు.తద్వారా శ్రీ స్వామివారి సేవ టికెట్లు, లడ్డు ప్రసాదం, కేశఖండనం టికెట్లు, విరాళాలు మొదలగు వాటి ద్వారా రూ.2,41,645/-ఆదాయం వచ్చిందని, అలాగే కర్నూలు పట్టణానికి చెందిన బి. రాజశేఖర్ 20 గ్రాముల బంగారు గొలుసును స్వామి వారికి అందజేసినట్లు ఆలయ చైర్మన్ సీతా రామ చంద్రుడు,ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డిలు తెలిపారు.భక్తులకు కోవిడ్ నిబంధనలకనుగునంగా దర్శనాలు కల్పించామని,విరాళాలు అందజేసిన భక్తులకు స్వామి వారి లడ్డు, తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు.స్వామి వారికి విరాళాలు అందుకున్న వారిలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఏపీ మహిళా సమైక్య నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వేదవతి

విశాలాంధ్ర -కోవెలకుంట్ల: ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు ఏపీ మహిళా సమైక్య నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వేదవతి ని ఎన్నుకొన్నట్లు సుగుణమ్మ తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ గారి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.అనంతరం సుగుణమ్మ మాట్లాడుతూ ఏపీ మహిళా సమాఖ్య %ళ%ఎన్ఎఫ్ఐ డబ్ల్యు%ర% మహిళ కోసం వారి సమస్యల కోసం వేదవతి ముందుండి ఎన్నో పోరాటాలు చేసిందని మహిళలు ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే మహిళా సమాఖ్య పోరాట ఫలితమేనని ఇంకా ఎన్నో పోరాటాలు చేసి మహిళా సాధికారతకు ముందుండడానికి మహిళా సమైక్య ఎంతో ప్రాధాన్య సంతరించుకొని మాట్లాడారు. అనంతరం బనగానపల్లె నియోజకవర్గం మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. గౌరవాధ్యక్షులుగా కామ్రేడ్ రామసుబ్బమ్మ ,అధ్యక్ష కార్యదర్శులుగా వెంకట లక్ష్మమ్మ, వేదవతి, ట్రెజరర్ గా రామేశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలుగా చంద్రకళ, సహాయ కార్యదర్శిగా రాధమ్మ ,తో పాటు 21 మందితో కలిపి నూతన కమిటీ అనుకోవడం జరిగినది. ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ వేదవతి గారిని ఎన్నుకోవడం పట్ల ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.బాలకృష్ణ మాట్లాడుతూ ఏపీ మహిళా సమాఖ్య నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వేదవతి తమ కర్తవ్యాన్ని బాగా నిర్వహిస్తారని అలాగే మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన ముందుండి పోరాడుతాదని ఆమెకు ఏఐటీయూసి తరఫున విప్లవ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కుళాయి స్వామి, సుబ్బయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్వా తంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారత రత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడు కలు ఘనంగా జరిగాయి. అ పుస్మ నంద్యాల డివిజన్ అధ్య క్షులు అమిర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్వశాంతి హై స్కూల్‌లో అధ్యాపకులు విజయ్, వెంకటరమణ, పల్లవి, విద్యా ర్థులు పాల్గొని అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలతో ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమీర్ భాష అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆజాద్ అడుగుజాడల్లో నడవాలన్నారు.

పార్కు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నా ఏబీఎం పాలెం వాసులు

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఏబీఎం పాలెం 1వ వార్డులో నిర్మిస్తున్న పార్కు పనులపై వివాదం ముదురుతోంది. కాలనీలో పార్కు అవసరం లేదని పార్కు ఏర్పాటు చేస్తున్న స్థలంలో కాలనీ వాసులకు ఉపయోగకరమైన కల్యాణ మండపం నిర్మించాలని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. పార్కు నిర్మాణం వలన ఎటువంటి ఉపయోగం లేదని కాలనీ ప్రజలు పార్కు ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ లోని ఏబీఎం పాలెం లో పార్కు నిర్మాణం కోసం కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) రూ.40 లక్షల తో పార్కు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. దాదాపు 42 సెంట్ల స్థలంలో దసరా పండగ వేళ అక్టోబర్ 24 న పనులు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అయితే సంఘం పెద్దలు ,కాలనీ యువకులు పార్కు నిర్మాణం వద్దు అంటూ వ్యతిరేకిస్తున్నారు. ఈ స్థలంలో కల్యాణ మండపం నిర్మించాలని ఏబీఎం కాలనీ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. కాలనీ వాసుల అవసరాల కోసం 1987లో కందూరు శేషయ్య గుప్తా స్థలాన్ని దానం చేయడం జరిగిందన్నారు.గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకం కింద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు.మాజీ మంత్రి బైరెడ్డి శేష శయన రెడ్డి అధ్యక్షతన అప్పటి కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షుడు మసాల వీరన్న మంచినీటి పథకాన్ని ప్రారంభించారు.కాలక్రమేనా ఇక్కడి స్థలంలో నంద్యాల మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి ఫిల్టర్ వాటర్ కేంద్రాన్ని ఎంపీ నిధులను కేటాయించి ఏర్పాటు చేసి కాలనీ వాసులకు మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఆయన మరణాంతరం అది కూడా అటకెక్కింది.మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డితో చర్చి పరిష్కారానికి కృషి చేస్తామని చైర్మన్ సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. హామీకి ఇప్పట్లో మోక్షం లేనట్లే అని కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్కు నిర్మాణంతో ప్రవేట్ స్థలాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడానికే కొంతమంది కుట్రలు చేస్తున్నారని కాలనీకి చెందిన యువకులు ఆరోపిస్తున్నారు. పార్కు నిర్మాణం పేరుతో ప్రవేట్ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కాలనీకి చెందిన జాన్, డా.రాజు మరికొందరు ఆరోపిస్తున్నారు.పార్కు నిర్మాణాన్ని అడ్డుకుంటామని జిల్లా అధికారులదృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా పార్కు నిర్మాణం ఎలా చేపడుతారని ప్రశ్నించారు.కొందరి రాజకీయ స్వార్థం కోసం ప్రజలకు వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆ స్థలంలో అందరికి ఉపయోగపడే కల్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని కోరారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పార్కు పనులను అడ్డుకోవడానికి ఉద్యమం తీవ్ర స్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు.

శ్లోకలో..మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నందికొట్కూరు : స్థానిక శ్లోక సీబీఎస్ఈ పాఠశాలలో భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని శనివారం జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ డా,జె శ్రీనివాసరెడ్డి పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తదనంతరం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత దేశ విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి , డైరెక్టర్స్ కవితా, శ్రీదేవి రెడ్డి , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

కరువు మండలాల్లో కరువు సహాయ చర్యలు చేపట్టాలి



విశాలాంధ్ర- పెద్దకడబూరు :కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలా ల్లో కరువు సహాయ చర్యలు చేపట్టాలని కాంగ్రెసు పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నర్సింహులు, మంత్రాలయం నియోజకవర్గ కో ఆర్డినేటర్ మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరులోని ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ లో దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పాలన లో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే కరువు మండలాల్లో రైతులకు నష్టపరిహారం చెల్లించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోసఫ్, నాగరాజు, ఫిలిప్, లక్ష్మన్న, గిడ్డయ్య, నరసన్న, దశరథరాముడు, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం మహాసభ

విశాలాంధ్ర బనగానపల్లె: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బనగానపల్లె నగరంలో హిందూ సమ్మేళనం మహాసభ బివి సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర పెట్రోల్ బంక్ సర్కిల్ సిఐ కార్యాలయం, పాత బస్టాండ్ మీదుగా బివి సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో 500 మంది హిందూ సోదరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ సోదరులు ఐక్యమత్యం గా తమ హక్కుల సాధించుటకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూజ్య స్వామీజీలు. శ్రీ శ్రీ శ్రీ జయదేవానంగిరి స్వామిజీ,గీతా మందిరం. ఇటిక్యాల శ్రీ శ్రీ శ్రీ జ్ఞానేశ్వర నంద స్వాములు రవ్వలకొండ, శ్రీ శ్రీ శ్రీ జ్ఞానేశ్వర మాతాజీ రవ్వలకొండ, శ్రీ సురేంద్ర జీ ఆర్.యస్. యస్. విభాగ్ ప్రచారక్, శ్రీ చౌదూరి ఈశ్వర్ రెడ్డి , రాయలసీమ ధర్మ ప్రచారక్, శ్రీ తమ్మిడెల మాధవ రెడ్డి , నంద్యాల జిల్లా కన్వీనర్, శ్రీ నాగ మోహన్ రెడ్డి , నంద్యాల జిల్లా సహా కన్వీనర్, శ్రీ దాసరి శ్రీనివాసులు నంద్యాల జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీ శివరామిరెడ్డి . సబ్ డివిజన్ కన్వీనర్. శ్రీ శంకరయ్య . బనగానపల్లె మండల కన్వీనర్, శ్రీ నాగ మల్లారెడ్డి . బనగానపల్లె మండల సహ కన్వీనర్ న్యాయవాది జగన్నాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, ఓబుల్ రెడ్డి హిందువులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.